
# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



శుక్రవారం । 12 । జూన్। 2026 పేజీలు: 7

# కళ్యాణ లక్ష్మీ/ శాదిముబారక్ చెక్కుల పంపిణీ

3

కళ్యాణ లక్ష్మీ/శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.



## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026 అమలుకు

# కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

2



2

# వేద పాఠశాలకు శ్రీకారం..!

వైభవంగా ఇష్టలింగ పూజ హాజరైన బీదర్ సౌత్ ఎమ్మెల్యే డా. శైలేంద్ర బెల్దాలే



# పక్కా ప్రణాళికతో పటాన్‌చెరు మార్కెట్ అభివృద్ధి

- అతి త్వరలో మేకల మండి, చేపల మార్కెట్ నిర్మాణం
- త్వరితగతిన దుకాణాల సముదాయాల నిర్మాణ పనులు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

4

# రాష్ట్ర మంత్రులతో శాపురం నర్సింహ రెడ్డి భేటీ





- దామోదర, పొంగులేటి, అడ్లూరితో కలిసిన కాంగ్రెస్ నేత

2

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026 అమలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





సంగారెడ్డి, జూన్ 11 మనం న్యూస్ ప్రతినిధి :-- జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను సమర్ధవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉత్పత్తి అయ్యే తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

భారీ స్థాయిలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లను బల్క్ వేస్ట్ జనరేటర్లుగా గుర్తించి, వారు నిబంధనలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాల అమలును కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రతను కాపాడేందుకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులు, వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా ఆయా మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఆస్తి పన్ను వసూళ్లు, గత సంవత్సరం వసూళ్ల వివరాలపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కోరారు.

అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన బట్ట సంచులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ పాండు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# వేద పాఠశాలకు శ్రీకారం..!

**వైభవంగా ఇష్టలింగ పూజ**
**హాజరైన బీదర్ సౌత్ ఎమ్మెల్యే డా. శైలేంద్ర బెల్దాలే**







ఝరాసంగం. జూన్. 11. మనం: భారతీయ సనాతన ధర్మ పరిరక్షణకు వేద పాఠశాలలు ఎంతో అవసరమని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా బర్దిపూర్లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో, అలాగే ఆంధ్రప్రదేశ్లోని శ్రీశైలం దేవస్థానంలో ఇప్పటికే వేద పాఠశాలలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

గురువారం బీదర్ జిల్లా చౌళి గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ఆవరణలో నూతన వేద పాఠశాల నిర్మాణానికి బీదర్ సౌత్ ఎమ్మెల్యే డా. శైలేంద్ర బెల్దాలే చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఆశ్రమంలో అధిక జ్యేష్ఠ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ చేపట్టిన ఇష్టలింగ పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శిఖర పూజ, రుద్రయజ్ఞం, మహా మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డా. శైలేంద్ర బెల్దాలే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు, అర్చకులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. బీదర్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దత్తగిరి ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

ఈ కార్యక్రమంలో శివశ్రీ సుమంగళ్తో పాటు వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర మంత్రులతో శాపురం నర్సింహ రెడ్డి భేటీ

**- దామోదర, పొంగులేటి, అడ్లూరితో కలిసిన కాంగ్రెస్ నేత**





పటాన్ చెరు, జూన్ 11(మనం న్యూస్) : ముత్తంగి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాపురం నరసింహారెడ్డి గురువారం రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ బంజారాహిల్స్లోని మినిస్టర్స్ క్వార్టర్స్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాపురం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించినట్టు తెలిపారు. ముత్తంగి డివిజన్ ప్రజల అవసరాలు, సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని మంత్రులు సూచించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి సేవలు అందిస్తానని నరసింహ రెడ్డి తెలిపారు.

# కళ్యాణ లక్ష్మీ/శాదిముబారక్ చెక్కుల పంపిణీ

**కళ్యాణ లక్ష్మీ/శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...**

సిద్దిపేట రిపోర్టర్, జూన్11 మనం న్యూస్: భూంపల్లి మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో దుబ్బాక నియోజకవర్గంలోనీ మండలాల సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...

దుబ్బాక నియోజకవర్గం సంబంధించి దుబ్బాక, మీరుదొడ్డి, రాయపోల్, తోగుట, దౌల్తబాద్, అక్బర్ పేట భూంపల్లి మండలాలకు 594 లబ్ధిదారులకు 5కోట్ల 94 లక్షల 68వేల 904 రూపాయల కళ్యాణ లక్ష్మీ శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ....

మా ప్రభుత్వం తెలిపిన 6 గ్యారెంటీ లను అమలుకు చేస్తుందని తెలిపారు. పేద వాళ్లకు ఒక ఇల్లు ఉండాలని ఆనాడు ఇందిరా గాంధీ చేపట్టిన గొప్ప కార్యక్రమం సొంతింటి కళా నెరవేర్చడానికి జిల్లాలో దాదాపు 10వేల ఇండ్లు మంజూరు చెయ్యగా, 80 శాతం గ్రౌండింగ్ అయ్యాయని, 5వేలు ఇండ్లు స్లాప్ లు పడ్డాయని నిర్మాణం వేగంగా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఇండ్లు శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు.

ఇల్లు కట్టకున్నాక ఇంటి సభ్యుల సౌలభ్యం కోసం కరెంట్ కసం 200 యూనిట్లు గల లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు 158 కోట్ల రూపాయలు డిస్కౌంట్ విద్యుత్ శాఖకు ప్రభుత్వం కట్టడం జరిగింది.

మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కోసం జిల్లాలో ప్రయాణించిన మహిళలకు గాను 300 కోట్ల రూపాయలు ఆర్టీసీ యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 45వేల పైగా మంజూరుతో పాటు కుటుంబ సభ్యుల చేరికలు సైతం చేశామని, అలాగే ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏ పథకం రావాలన్న ప్రతిదీ రేషన్ కార్డుతోనే ముడిపడూందని పెద్ద ఎత్తున రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10లక్షల భీమా కల్పించడం జరిగింది.

కొత్త పింఛన్లు కోసం ఈ బడ్జెట్ లో కేటాయించడం వాటిని కూడా తొందరలో ప్రజలకు అందిస్తామని తెలిపారు.

స్కూల్ పిల్లలకు కొత్తగా బ్రేక్ ఫాస్ట్ అమలుకు శ్రీకారం చుట్టమని ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుంది.

ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

ఈ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్



కాంప్లెక్స్ పనులు మొదలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు విద్యార్థులకు మంచి నైపుణ్యాలు తో ఉపాధి అందించడం జరుగుతుంది.

రాష్ట్రం లో 56 కొత్త అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను సౌకర్యాలు మెరుగుపరుస్తూ ఒక సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ అందించి, రాష్ట్రంలోనే కాకుండా బయటి దేశాలకు సైతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కోసం మీ యొక్క స్కిల్, భాష ప్రతిదీ నేర్పించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సీజన్ లో వచ్చే దానికంటే 30 శాతం వరి ధాన్యం అధికంగా పండడం మూలంగా కొనుగోలు జాప్యం జరిగిందని ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యూరియా, డిఏపి కొరత లేదని అధునాతన యాప్ ద్వారా కొనుగోలు సులభంగా చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోడానికి సిద్ధంగా ఉందని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే మాట్లాడుతూ...

దేశంలోనే గొప్ప కార్యక్రమం కళ్యాణ లక్ష్మీ శాదిముబారక్ చెక్కుల పంపిణీ దీనివల్ల లక్షలాది మందికి లబ్ది పొందుతున్నారు.

ఈ నియోజకవర్గం పూర్తి వ్యవసాయ ఆధారిత కుటుంబాలు, దుబ్బాక నియోజకవర్గం లో ఎక్కువ మొత్తంలో వడ్లు పండాయనీ తెలిపారు.

మల్లన్న సాగర్ లో మెయిన్ కెనాల్ పూర్తి, సబ్ కెనాల్ సంబంధించి భూ సేకరణకు సంబంధించిన బకాయిలను విడుదల చెయ్యాలని, దుబ్బాక నియోజకవర్గం లో గో-డౌన్ నిర్మించుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ 27 ఎకరాలు కేటాయించామని వెంటనే శాంక్షన్ చేసి పనులు ప్రారంభించాలని మంత్రి నీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం, మున్సిపల్ చైర్మన్ శ్రీ రామ్ సంగీత రవీందర్, ఆర్డీఓ సదానందం, ఆయా మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.





# కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలపై మంత్రి సానుకూల స్పందన

గజ్వేలు జూన్ 11 మనం న్యూస్: కొండపోచమ్మ సాగర్ మరియు మల్లన్న సాగర్ ప్రాజెక్టుల భూనిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. గురువారం రోజున నిర్వాసితుల ప్రతినిధులు మంత్రిని కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో నిర్వాసితులు ప్రధానంగా అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఇండ్ల స్థలాల (ప్లాట్ల) కేటాయింపు పూర్తి చేయాలని, ప్రాజెక్టుల నోటిఫికేషన్ సమయానికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వెంటనే విడుదల చేయాలని, ఒంటరి మహిళలకు ప్రత్యేక ప్యాకేజీ మరియు ప్లాట్ల కేటాయింపులో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించి, వారికి ప్రాధాన్యత క్రమంలో న్యాయం చేయాలని కోరడం జరిగింది. నిర్వాసితుల సమస్యలను ఓపికగా విన్న మంత్రి దామోదర రాజనర్సింహ తక్షణమే స్పందించారు. సమావేశం



జరుగుతుండగానే జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి మాట్లాడారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ భూనిర్వాసితుల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీలు మరియు ప్లాట్లు అందేలా వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను ఆదేశించారు. ప్రభుత్వం నిర్వాసితుల పక్షాన ఉంటుందని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని ఈ సందర్భంగా మంత్రి నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందన పట్ల భూనిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ ద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, మామిడాల గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య, ఉమ్మారెడ్డి, బాల్ నర్సు, రామాచారి, భూనిర్వాసితులు పాల్గొన్నారు

# అడ్డుగోలుగా రైతులను దోచుకుంటున్న ఫర్టిలైజరు షాపులపై చర్యలు తీసుకోండి

జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: జహీరాబాద్ ప్రాంతంలో అడ్డుగోలుగా రైతులను దోచుకుంటున్న ఫర్టిలైజరు షాపులపై నిఘా వేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్ టియూ జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ డిమాండు చేశారు. జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఫర్టిలైజరు షాపుల యజమానులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. ఫర్టిలైజరు షాపుల యజమాన్యాలు రైతులకు అధిక ధరలకు మందుల అమ్ముతూ అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వం నియమించిన ధరలకే ఇవ్వాలని అడిగితే మా దగ్గర యూరియా, ఎరువు మందులు లేవు, వెళ్లిపొండని బెదిరిస్తున్నా రని ఆయన ఆరోపించారు. ఈ మేరకూ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి ఏడి బిక్షపతికి భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తీరంలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్ కు ముందే అన్ని రకాల ఎరువులను విత్తనాలను రైతులకు అందించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా తమ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ హుండీల లెక్కింపు

**రూ.10.63 లక్షల ఆదాయం**

హుస్నాబాద్, జూన్ 11 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ముఖ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీల ద్వారా మొత్తం రూ.10,63,011 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా హుండీలలో 11 గ్రాముల 680 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం 602 గ్రాముల మిశ్రమ వెండి లభించిందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు వి. శ్రీనివాస్,ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు , జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, గోమాత సేవా పరిషత్, అలివేలు మంగ సేవా సమితి, మార్కండేయ పద్మావతి సేవా సమితి ప్రతినిధులు, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం, పొట్లపల్లి దేవాలయం, శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాల అర్చక సిబ్బంది, గౌడ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య



వర్గల్ జూన్ 11 మనం న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ప్లాస్టిక్ డ్రమ్ములో దూకి మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన వర్గల్ మండలం గౌరారం గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్సై ఆరోగ్యం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గౌరారం గ్రామానికి చెందిన నగరం లక్ష్మి(47) గర్భాశయానికి పుండు కావడంవల్ల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బుధవారం అర్ధరాత్రి వారి ఇంటి వెనకాల బాత్రూమ్ పక్కన ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ము లో కుర్చీ సహాయంతో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు మృతురాలి భర్త శంకర్ గౌడ్ ఫిర్యాదుతో గౌరవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పక్కా ప్రణాళికతో పటాన్ చెరు మార్కెట్ అభివృద్ధి

**- అతి త్వరలో మేకల మండి, చేపల మార్కెట్ నిర్మాణం**
**- త్వరితగతిన దుకాణాల సముదాయాల నిర్మాణ పనులు**
**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు, జూన్ 11(మనం న్యూస్) : పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, మరియు ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. యార్డు పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 172 దుకాణాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువుల్లోగా వీటిని పూర్తి చేసి లైసెన్స్ వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్తో పాటు ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్ ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యాపారులు, స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో మార్కెట్ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మార్కెట్గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి భూమి కేటాయింపు అంశం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనుల వద్దకు విద్యా కమిటీ..!

**- విద్యార్థుల చేర్పు కోసం వినూత్న ప్రచారం**
**- ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యంపై అవగాహన**
**- బర్దిపూర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం**








ఝరాసంగం:.. జూన్. 11.మనం. న్యూస్ : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో విద్యార్థుల చేర్పును ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం వినూత్నంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాజు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఇతర సౌకర్యాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యార్హతలు కలిగిన వారని తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, రవాణా ఖర్చులు, ఇతర అదనపు వ్యయాల వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు ఉచితంగా లభిస్తున్నందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరుతూ బర్దిపూర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు గ్రామ సర్పంచ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శిల్ప, ఉపసర్పంచ్ తుకారం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణప్రియ, ఉపాధ్యాయులు నాగయ్యస్వామి, సుధాకర్, కృష్ణవేణి, కృష్ణ, బోయిన శ్రీనివాస్, జీవన్రావు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సంగారెడ్డి జూన్ 11 మనం న్యూస్ ప్రతినిధి : తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సహకారముతో కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగాలు,ఎన్సిసి , జిల్లా కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో 'ప్లాస్టిక్ నిషేధము మరియు ప్లాస్టిక్ రహిత వస్తువుల వినియోగం' అనే అంశముపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ , జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎన్. విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలపడం జరిగింది.

ప్లాస్టిక్ వస్తువుల వినియోగము మన జీవన విధానములో ఒక తప్పనిసరి భాగమైందని అయితే ప్లాస్టిక్ భూమిలో కరిగిపోయే పదార్థము కాదు కాబట్టి ప్లాస్టిక్ వస్తువులను సరియైన విధంగా పునరుత్పత్తిలో ఉపయోగించకపోవడం వల్ల గాలి,భూమి, నీటి కాలుష్యం ఏర్పడి భూమిపై జంతు,జీవ, వృక్ష జాలానికి ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి , జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఎన్. విజయలక్ష్మి తెలిపినారు.




ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీల్ వస్తువులు, కాగితంతో తయారుచేసిన వస్తువులు, వస్త్రము, జనపనార వస్తువుల వంటి వాటిని వినియోగించడం అలవాటుగా చేసుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించకపోయినా మనం ఉపయోగించిన తర్వాత వాటిని పునరుత్పత్తిలో ఉపయోగించే విధంగా చూసుకోవాలని తెలిపినారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే క్యాన్సర్ మరియు ప్రమాదకరమైన వ్యాధులకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత విద్యార్థులు మరియు యువతదేనని తెలిపినారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ఎటువంటి వస్తువులను ఉపయోగించాలో వాటికి సంబంధించి విద్యార్థులకు ప్రత్యక్షంగా వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంలో వివిధ రకాల కాలుష్యం ఏర్పడి పర్యావరణంలో అసమతౌల్యము ఏర్పడి భవిష్యత్తు తరాల మనుగడమే ప్రశ్నార్థకమైందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. కావున మనమందరం ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కోరినారు. అనంతరం విద్యార్థులకు క్లాత్ తో తయారుచేసిన బ్యాగులను అందజేయడం జరిగింది. యువత సోషల్ మీడియా ద్వారా సమాజములో ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను ప్రచారము చేయాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత నేటి యువత పైననే ఆధారపడి ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమములో జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శిరీష, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్టులు శ్రీమతి పద్మ ,సౌమ్య భవాని, కార్యాలయ సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్గోయి నిమ్జ్ రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ద్వారా బలవంతంగా భూములు తీసుకోరాదని విన్నవించిన రైతులు

**జిల్లా అధికారులు రైతులకు అడుగడుగునా చేస్తున్న అన్యాయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తేనే న్యాయం జరుగుతుందని రైతుల భావన**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్**



జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన నిమ్జ్ బాధిత రైతులు తమ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో తాము రాసిన విన్నపాల ఉత్తరాలను జహీరాబాద్ పోస్టాఫీసులో పోస్టు చేశారు. భూనిర్వాసిత రైతులు తమ ఉత్తరాలు జహీరాబాద్ నుండి స్పీడు పోస్టు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికీ రైతులు తమ గోడును తెలపాలన్న ఉదేశ్యంతో ఉత్తరాలు పంపినట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్ తెలిపినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఎల్గోయి గ్రామంలో నిమ్జ్ ప్రాజెక్టు పేరుతో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయ మని అన్నారు. 2013 భూసేకరణ చట్టానికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.గ్రామంలోని రైతులు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి సంబంధించిన 195.13 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునే ముందు ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవెంత్ రెడ్డికి పంపిన ఉత్తరాల్లో డిమాండు చేశారు. నిమ్జ్ జిల్లా అధికారులు రైతులు పెట్టిన అభ్యంతరాలను చదవలేదని, చదివితే ఏ విధంగా తప్పుడు నోటీసులు ఇచ్చారని వారు ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు కోర్టులను ఆశ్రయించి తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని, కోర్టులో 3 కేసులు పెండింగులో ఉన్నప్పటికీ అధికారులు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం సరైంది కాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచందర్ పేర్కొన్నారు. రైతుల భూములను బలవంతంగా తీసుకోకుండా, చట్టబద్ధమైన విధానంలో రైతులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. రైతుల జీవనాధారమైన భూములను కాపాడాలని, రైతుల హక్కులను పరిరక్షించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు ఆ ఉత్తరాల ద్వారా విన్నవించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించకుండా మొండిగా వ్యవహరిస్తే రైతులు చేసే పోరాటానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అది పోరాటానికి భుజం భుజం కలిపి పోరాడు తామని సుస్పష్టం చేశారు. ఇప్పటికే రెండు వేల ఎకరాలు ఈ ఒక్క ఎల్గోయి గ్రామంలోనే తీసుకున్నారని వారు గుర్తు చేశారు. మళ్ళీ తిరిగి 1095 ఎకరాల భూసేకరణకు నోటిఫి కేషన్ ఇవ్వడం అన్యాయమని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇట్టి భూములు నల్లరేగడి సారవంత మైన ఎర్ర నేల భూము లను అన్ని పంటలు పండే భూము లను పరిశ్రమలకు అప్పనంగా పంచడం సరికాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం భూములను పరిశీలించి, పంటలను బేరీజు వేసిన తర్వాత కాకుండా అట్టే వేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసుకొని రైతుల భూములు రైతులకు వదిలివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో ఎల్గోయి గ్రామ రైతులు మొహ మ్మద్ యునుస్, గోపాల్, అంజన్న, ఖైరాత్ అల్లి, సంగన్న, శివన్న, నారాయణ, మొనప్ప, లక్ష్మి, పెంటన్న, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.





## బంగారు పతకం సాధించిన బిందు రాథోడ్‌కు ఘనంగా సన్మానించిన, జిల్లా కలెక్టరు, టీబేస్ నాయకులు

**సంగారెడ్డి జిల్లా కలెక్టరు ఛాంబర్ లో సన్మానం చేసి, నోటు బుక్కులు అందజేసిన కలెక్టరు ప్రతీక్ జైన్**

**కార్యక్రమంలో పాల్గొన్న టీబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టరు తులసీరామ్ రాథోడ్, హీరాలాల్ చవ్వాణ్, జైసింగ్ చవ్వాణ్**

జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: భూటాన్ దేశంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ అట్య పట్య ఏషియన్ ఛాంపియన్ షిప్ పోటిలో బంగారు పతకం సాధించిన జహీరాబాద్ హోతి (కె) రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థిని



బిందు రాథోడ్ కు సంగారెడ్డి జిల్లా కలెక్టరు ప్రతిక్ జైన్ ఘనంగా సన్మానం చేసి, నోట్ బుక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో టీబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టరు తులసీరామ్ రాథోడ్ తో పాటు హీరాలాల్ చవ్వాణ్, జైసింగ్ చవ్వాణ్, ప్రిన్సిపాల్ విట్టల్, గోర్ సేన నాయకులు జగన్ లు పాల్గొని, ఘనంగా సన్మానించి, అభినందించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



## సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రంకు సన్మానం కార్యక్రమం

సిద్దిపేట రిపోర్టర్, జూన్11 మనం న్యూస్: తెలంగాణ మాదిగ దండోరా జిల్లా కమిటి ఆధ్యర్యంలో సిద్దిపేట జిల్లా కమిటి గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ - దరిపల్లి చంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, దీనికి ఏక సభ్య కమిషన్ వేసి అసెంబ్లిలో బిల్లు పెట్టి చట్టం చేసిన రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి ఎప్పుడూ తన వెంటనే ఉంటుందని తెలియజేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు అధిక శాతం ఎస్సీ కూలలకే కేటాయించబడ్డాయాన్ని దీన్ని పేద కులాలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కారక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటి. భానుప్రసాద్, జిల్లా అధ్యక్షులు మల్లిగారి సారయ్య, పట్టణ అధ్యక్షులు పొన్నాల యాదగిరి, సత్యం, సుక్క తిరుపతి,ప్రహిత కుమార తదితరులు పాల్గొన్నారు.



## బుల్లెట్ రైలు కోసం బండారు దత్తాత్రేయ మద్దతు కోరిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: జహీరాబాద్ ప్రాంత పారిశ్రామిక, రవాణా ముఖచిత్రాన్ని మార్చే కీలక అడుగు పడింది. ప్రతిపాదిత బుల్లెట్ రైలు (ట్రైన్) ప్రాజెక్టును జహీరాబాద్ పట్టణం మీదుగా తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకతపై మాజీ లోక్ సభ సభ్యులు బీబీ పాటిల్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

జహీరాబాద్ మీదుగా బుల్లెట్ రైలు (ట్రైన్) మార్గం ఏర్పాటు చేయడం ఎందుకు అత్యంత అవసరమో, దీనివల్ల స్థానికంగా ఉన్న పరిశ్రమలకు, మరీ ముఖ్యంగా నిమ్జ్ భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను దత్తాత్రేయ కు బీబీ పాటిల్ కూలంకషంగా వివరించారు. ఉత్పత్తిదారులకు, వ్యాపారవేత్తలకు రవాణా పరంగా ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కీలకమైన ప్రాజెక్టును సాధించే దిశగా కేంద్ర రైల్వే మంత్రిని స్వయంగా కలిసి, జహీరాబాద్ రూట్ ప్రాముఖ్యతను వివరించి వారిని ఒప్పించేందుకు తమకు అండగా నిలవాలని దత్తాత్రేయను బీబీ పాటిల్ కోరారు. తనతో కలిసి రైల్వే మంత్రి వద్దకు రావాలని ఆయన మద్దతును అభ్యర్థించారు. ఈ విషయమై బండారు దత్తాత్రేయ కూడా సానుకూలంగా స్పందించి, ప్రాజెక్టు సాధనపై చర్చించినట్లు తెలుస్తోంది.

## గ్రామ ఆడబిడ్డ పెళ్లికి అండగా సిద్ధాపూర్ సర్పంచ్

**పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మహమ్మద్ షరీఫ్**



ఝరాసంగం.. జూన్ 11.మనం. న్యూస్: ఝరాసంగం మండలంలోని.సిద్దాపూర్ గ్రామంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ, గ్రామ బిడ్డల శుభకార్యాలకు అండగా నిలవడంలోనూ సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ షరీఫ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. సిద్ధాపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్. పాటిల్ కుమార్తె వివాహానికి సాయంగా, సర్పంచ్ మహమ్మద్ షరీఫ్ తన వంతు ఆర్థిక. 21000 సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. గ్రామ ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన సర్పంచ్కు ఇస్మాయిల్. పాటిల్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో హఫీజ్, మొయిజ్. మొహమ్మద్. నాయమ్ చాంద్ పాషా, యూసుఫ్.,విష్ణువర్ధన్. రెడ్డీ ఫయాజ్, ఆరిఫ్, అలీమ్,లాలప్ప. గౌస్ పాటిల్ బాబుసాబ్ మరియు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాయల్ కాలేజ్ విద్యార్థిని రాష్ట్రస్థాయి ప్రతిభ







సంగారెడ్డి జూన్ 11 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని రాయల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరం లో కళాశాలకు చెందిన విద్యార్థిని బుష్రా భాను 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నట్లు కళాశాల డైరెక్టర్ కృపానిది పరిద తెలిపారు సదర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో వృషభాను ఆమె తల్లిదండ్రులను ఘనంగా ఆయన సత్కరించి పూలదృష్టం అందించి అభినందనలు తెలియజేశారు విద్యార్థులు విద్యార్థులకు ఇష్టమైన విద్య అందించడమే లక్ష్యంగా అత్యాధునిక సదుపాయాలతో పాటు అనుభవజ్ఞుల అధ్యాపకులతో బోధన నిర్వహిస్తున్నామని తెలిపారు క్రమశిక్షణ ప్రత్యేక శిక్షణ అధ్యాపకుల పర్యవేక్షణతో విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్న భవిష్యత్తులో కూడా మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు విద్యార్థిని బుశ్రా భాను తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె విజయంతో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ అధ్యాపకుల సహకారంతో ఎంతో కృషి ఉందని పేర్కొన్నారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు విద్యార్థులకు అడ్మిస్తున్న మార్గదర్శకత్వం వల్లే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి అభిప్రాయపడ్డారు విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని వారికి మార్గ నిర్దేశించిన అధ్యాపకులకు సహకరించిన తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు రాయల్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలు అగ్రస్థానంలో నిలువడమే కాకుండా ఎంసెట్ జేఈ మెయిన్స్ పరీక్షలు కూడా విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధిస్తూ ముందంజలో ఉన్నారని కృపానిది ఓ ప్రకటన తెలిపారు.



## విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న దుకాణదారులు దందా

**- గ్రామంలో బెల్ట్ షాపులు రద్దు చేయండి...**
**- విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న దుకాణదారులు**
**- కిరాణా దుకాణాల మాటున అడ్డగోలుగా దందా**

సిద్దిపేట రిపోర్టర్, జూన్11 మనం న్యూస్: మక్తమాసన్ పల్లి లో మద్యం ఏరులైపారుతోంది. గుడికి బడికి తేడా లేకుండానే బెల్టుషాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగుతోంది. గ్రామ పంచాయతీ దగ్గర గ్రామ ప్రజలు తీర్మానం చేశారు. ఈ మద్యం అమ్మకం, వినియోగంపై నిషేధానికి సంబంధించిన అధికారిక తీర్మానం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. గ్రామం లో మద్యం నిషేధం మద్యం సేవించిన వ్యక్తుల వల్ల చాలా రకాలుగా ఇబ్బందులు,వేధింపుల జరుగుతున్నాయి.

గ్రామ పంచాయతీ తరపున మద్యపానాన్ని నిషేధించాలని గ్రామ మహిళలు కోరారు. ఈ నిషేధం మద్యం అమ్మకాలు, దీనిని కఠినంగా అమలు చేయాలని మహిళా సంఘాలు కోరారు. ఈ తీర్మానంపై సర్పంచ్ మరియు స్థానిక మహిళా స్వయం సహాయక బృందాల ప్రతినిధులు సంతకాలు చేశారు.ఈ కార్యక్రమం లో మహిళలు, సర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు, గ్రామ మహిళా సంఘాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్లోనే ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలి..!

**ప్రజల సమస్యలపై మంత్రి పొన్నం స్పందించాలి...!**
**అయిలేని మల్లికార్జున్ రెడ్డి..**
**తెలంగాణ రైతు రక్షణ సమితి డివిజన్ అధ్యక్షుడు**



హుస్నాబాద్, జూన్ 11 మనం న్యూస్: హుస్నాబాద్ పట్టణానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్డీఓ, ఎమ్మార్వో (ఐఓసీ) కార్యాలయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున రెడ్డి తెలిపారు.ప్రతిరోజూ భూ, రెవెన్యూ సంబంధిత పనుల కోసం వందలాది మంది ప్రజలు ఈ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందని, రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడంతో పేదలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బస్సులో వెళ్లినా కొంత దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని, కార్యాలయాలకు చేరుకున్న తర్వాత అధికారులు అందుబాటులో లేకపోతే గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటోందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సౌకర్యాలను పక్కనపెట్టి తీసుకున్న నిర్ణయాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. హుస్నాబాద్ పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయ స్థలంలోనే నూతన భవనాలు నిర్మించే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు పూర్తి కాలేదన్నారు. శంకుస్థాపన చేసిన భవన నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాలను హుస్నాబాద్ పట్టణంలోనే అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల రాకపోకల ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# సామాన్యుల నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**భూముల విలువల పెంపుపై బిఆర్ఎస్ నాయకుడు నామ రవికిరణ్ గుప్తా ధ్వజం**

జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల పెంచిన భూముల ప్రభుత్వ విలువలపై బీఆర్ఎస్ యువ నేత, మాజీ కౌన్సిలరు నామ రవికిరణ్ గుప్తా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి శాస్త్రీయత లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా భూముల విలువలను విపరీతంగా పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్ ప్రాంతంలో ( సర్వేనెంబర్ 173,174) గతంలో గజం మార్కెట్ విలువ రూ. 10,000 ఉంటే, దాన్ని ప్రభుత్వం ఏకంగా రూ. 40,000లకు పెంచడం అన్యాయమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని నాల్ సాబ్ మొహల్లా, మార్కండేశ్వర్ వీధి, హనుమాన్ వీధి, ఖాన్ మొహల్లా ప్రాంతంలో గతంలో గజం విలువ 4100 ఉంటే ప్రస్తుతం 16,200 రూపాయలు పెంచారు.. రాచన్నపేట్ ప్రాంతంలో ఉదాహరణకు 200 గజాల స్థలం కొనుగోలు చేయాలంటే, పెరిగిన విలువల ప్రకారం ఏకంగా రూ. 80 లక్షలు వైట్ మనీగా చట్టబద్ధమైన ఆదాయం చూపించాల్సి రావడం మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వివరించారు.ఒకవైపు పట్టణాల్లో రేట్లు అడ్డగోలుగా పెంచిన ప్రభుత్వం, రైతుల భూములకు మాత్రం ఆశించిన స్థాయిలో రేట్లు పెంచలేదని రవికిరణ్ ఆరోపించారు. భవిష్యత్తులో భూసేకరణ చేపడితే రైతులకు భారీగా నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించిందని ఆయన విమర్శించారు. కేవలం అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే కాకుండా, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో సైతం నిబంధనలకు విరుద్ధంగా రేట్లు పెంచడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వం కేవలం



ఆదాయమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకోకుండా, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అడ్డగోలుగా పెంచిన భూముల మార్కెట్ విలువలను తక్షణమే తగ్గించి, సామాన్య ప్రజలకు ఊరట కల్పించాలని నామ రవికిరణ్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండు చేశారు. ఈ సమావేశం లో నాయకులు నరేష్ రెడ్డి, వడ్డే శేఖర్, ఏక్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గోల్డు మెడల్ సాధించిన తెలంగాణ గిరిజన బిడ్డలు








జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: భూటాన్ లో ఈనెల 7వ తేది నుంచి 9వ తేది వరకు జరిగిన ఆత్య పత్య ప్రపంచ 3వ ఏషియన్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో భారతదేశానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన బిడ్డలు అంతర్జాతీయ స్థాయిలో గోల్డు మెడల్ సాధించారు.ఈ క్రీడల ఛాంపియన్ షిప్ కు ప్రాతినిథ్యం వహించిన రామావత్ ప్రకాష్, నేనావత్ బిందులకు స్థానిక క్రీడాభిమా నులు, క్రీడాకారులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బాలుర విభాగంలో భారతదేశానికి ప్రాతినిథ్యం వహించిన రామావత్ ప్రకాష్, బాలికల విభాగంలోని భారతదేశానికి ప్రాతినిథ్యం వహించిన బిందు ఆత్య పత్య క్రీడల్లో గోల్డు మెడల్ సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకా రణంగా నిలిచారు. సంగారెడ్డి జిల్లా మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రంలో తరిఫీదు పొంది భారతదేశానికి ఆడి ఈనాడు గోల్డు మెడల్ సాధించిన క్రీడాకారులకు క్రీడా వర్గాలు విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ ప్రజలు యావద్దేశం హర్షిస్తోంది. రామవత్ ప్రకాష్ వారి బృందం (టీం)కు శుభాకాంక్షలు, అభినంద నలు తెలిపారు. అధేవిధంగా సంగారెడ్డి జిల్లా గిరిజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కూడా తమ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝురాసంగం. జూన్. 11మనం. న్యూస్: ₹ఝురసంఘం మండలం బర్దిపూర్ జరిగిన హరీన్ రూథ్₹ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ₹గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, గ్రామ సర్పంచ్ రాజు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గౌరవెల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఈ సత్యనారాయణ



అక్కన్నపేట మండలం జూన్ 11 మనం న్యూస్: అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో ఉన్న రేగొండ పంప్హౌస్ను ప్రాజెక్టు నూతన చీఫ్ ఇంజనీర్ (సీఈ) సత్యనారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పంప్హౌస్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ప్రాజెక్టు పనుల ప్రగతిని ప్రొజెక్టర్ ద్వారా తెలుసుకున్న సీఈ, ఇప్పటివరకు పూర్తైన పనులు, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఇ సుమితి దేవి, ఈఈ రాములు నాయక్, డీఈఈ రఫీ, నంద, రూపులా నాయక్, చైతన్య, గాయత్రి, ప్రాజెక్టు సూపర్వైజర్ పిట్టల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## అల్గోల్‌లో వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారుతి సోదరుడైన ప్రభు కుమారుడి వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహ రెడ్డి, జహీరాబాద్ షుగర్ కేన్ కమిటీ (సిడిసి) డైరెక్టరు జి మల్లారెడ్డి, మల్చల్మా సింగిల్ సొసైటీ వైస్ ఛైర్మన్ మొహమ్మద్ ఇమామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కే భీమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె నర్సిములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మారుతి, లాజర్, గ్రామ మాజీ సర్పంచి జ్యోతి మోహన్, ఎంపిటిసి మాజీ సభ్యులు తుకారం, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న డ్యాన్స్ మాస్టారు జన్మదిన వేడుకలు



జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: న్యూ రాక్ డ్యాన్స్ స్టూడియో వారి ఆధ్వర్యంలో ఆ స్టూడియో అధినేత, డ్యాన్స్ మాస్టరు వినోద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు బండి సుధాకర్ మాట్లాడుతూ డ్యాన్స్ మాస్టారు వినోద్ ఎంతోమంది విద్యార్థులను డ్యాన్సర్స్ గా తయారు చేసినారని గుర్తు చేశారు. ఉచితంగా డాన్స్ నేర్పిస్తూ ఎంతో మంది పిల్లలను జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, పోటీలకు తీసుకువెళ్లి, వారి ప్రతిభను గుర్తించి ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చేలా చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాస్టర్ పూల్ సింగ్, సంతోష్, రాజేశ్వరి, విద్యార్థులు, తదితరులు పాల్గొనారు.

## నామకరణమహోత్సవంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వై.నరోత్తం



జహీరాబాద్ జూన్ 11 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని పి.వి.ఆర్ గార్డెన్ లో జరిగిన మంతూరి మల్లికార్జున్ రిటైర్డు ఏఎస్ఐ మనవరాలు (మంతూరి వెంకటేష్,స్వాతి ప్రియల కుమార్తె)నామకరణ మహోత్సవం(డోలారోహణ) కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శంకర్, ఎం మల్లేశం, చెంగల్ జైపాల్, పవన్ రాథోడ్,మేఘనాథ్,మిథున్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.